సంపుటి :02 సంచిక :179 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

Voice of the people

www.aksharadarbar.com

సోమవారం 08, సెప్టెంబర్ 2025

## 13న జాతీయ మెగాలోక్ అదాలత్

- రాజీయే రాజమార్గం
- లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




05

## బడులకు 21 నుంచి దసరా సెలవులు

- వచ్చే నెల 3 వరకు వర్తింపు
- కళాశాలలకు 28 నుంచి వచ్చే నెల 5 వరకు..




02

## కమల దళానికి కొత్త సారథులు

**బీజేపీ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించిన అధిష్ఠానం**



బీజేపీ అధిష్ఠానం సోమవారం పార్టీ తెలంగాణ నూతన కమిటీని ప్రకటించింది. ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఎనిమిది మంది రాష్ట్ర ఉపాధ్యక్షులతో కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, తూళ్ల వీరేందర్‌గౌడ్, వేముల అశోక్‌ను నియమించినట్లు తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు వెల్లడించారు. అలాగే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్యగౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండారి శాంతి కుమార్, కొల్లి మాధవి, జయశ్రీ, బండా కార్తికరెడ్డి, రఘునాథ్ రావు, కల్యాణ్ నాయక్‌లను నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు ఏడు మోర్చా విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులను ప్రకటించారు. - అక్షరదర్బార్, హైదరాబాద్

02





# ఏం చేద్దాం ?

- మళ్లీ తెరపైకి ఫిరాయింపు ఎమ్మెల్యేల సమస్య
- ముంచుకొస్తున్న సుప్రీం కోర్టు ఆదేశాలు

- స్పీకర్ నోటీసుల నేపథ్యంలో సీఎంతో ఎమ్మెల్యేల భేటీ
- నియోజకవర్గాల అభివృద్ధి కోసమే సీఎంను కలిశామంటూ స్పీకర్ నోటీసులకు వివరణ ఇచ్చే అవకాశం
- ముందుముందు ఏం జరుగుతుందోనని పార్టీ వర్గాల్లో చర్చ

అక్షర దర్బార్ , హైదరాబాద్ ప్రధానప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల వ్యూహంపై కాంగ్రెస్ నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, నేతలతో ఉన్న ఇబ్బందులపై చర్చించారు. దానం నాగేందర్ విషయంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నప్పటికీ, మిగతా తొమ్మి ది మంది ఎమ్మె ల్యేలకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం హామీ ఇచ్చారు. అలాగే, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అందుకు నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ అంతర్గత పోరు, అవినీతి ఆరోపణలతో బలహీనపడిందని, అదే సమయంలో తెలంగాణలో బీజేపీ ఇంకా బలం పుంజుకోలేదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ కీలక సమావేశం, అందులో తీసుకున్న నిర్ణయాలపై పూర్తి వివరాలను

పేజీ నెంబర్ 2లో చూడండి.

04

## పరకాలలో తాయత్తు మహిమ

- రూ.300కు 36 రోగాలు మాయం అంటూ ప్రచారం
- అమాయకుల బలహీనతలే పెట్టుబడి..
- రూ.లక్షల్లో మోసం
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

పరకాల పట్టణంలో తాయత్తుల పేరుతో జరుగుతున్న మోసాలు సంచలనం సృష్టిస్తున్నాయి. అమాయక ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని, కేవలం రూ.300కు 36 రకాల రోగాలు నయం అవుతాయని ప్రచారం చేస్తూ, ఒక వ్యక్తి సుదీర్ఘకాలంగా ఈ దందాను కొనసాగిస్తున్నాడు. ఈ అక్రమ వ్యాపారం ద్వారా నెలకు లక్షల రూపాయలు దండుకుంటున్నా, అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది.

- అక్షర దర్బార్, పరకాల

05





## 100 రోజుల్లో పూర్తి చేయాలి



- మేడారం పనులను నేను స్వయంగా పరిశీలిస్తా
- భక్తుల అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలి
- నిపుణులు, పూజారుల అభిప్రాయాలు తీసుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి

02

# అభ్యంతరాలు ఉంటే తెలపండి

- కలెక్టర్ స్నేహ శబరీష్
- ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, 12 మండలాల్లో గ్రామపంచాయతీల వారీగా జాబితాలను ఇప్పటికే ప్రచురించిందని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ప్రతినిధులను కోరారు. సేవ్ సమావేశంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, అభ్యంతరాలను స్వీకరించి సవరించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. హనుమకొండ జిల్లాలో 370,871 ఓటర్లు ఉన్నట్లు, 631 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని చెప్పారు. సభలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ ఇన్చార్జి సీఈవో రవి పాల్గొని ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.



వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులలో శ్రీనివాసరావు, శ్యాంసుందర్, ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ ఫైజుల్లా, నిశాంత్, రజనీకాంత్, ఎండీ నేహాల్, డా. ఇండ్ల నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, జయంత్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# బడులకు 21 నుంచి దసరా సెలవులు

- వచ్చే నెల 3 వరకు వర్తింపు
- కళాశాలలకు 28 నుంచి వచ్చే నెల 5 వరకు..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో పెద్ద పండుగ అయిన దసరాకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. పాఠశాలలకు ఈ నెల 21 నుంచి అక్టోబర్ 3 వరకు సెలవులు ఖరారు చేసింది. అలాగే 28 నుంచి అక్టోబర్ 5 వరకు కళాశాలలకు సెలవులు. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది.





# ఏం చేద్దాం?

- మళ్లీ తెరపైకి ఫిరాయింపు ఎమ్మెల్యేల సమస్య
- ముంచుకొస్తున్న సుప్రీం కోర్టు ఆదేశాలు
- స్పీకర్ నోటీసుల నేపథ్యంలో సీఎంతో ఎమ్మెల్యేల భేటీ
- నియోజకవర్గాల అభివృద్ధి కోసమే సీఎంను కలిశామంటూ స్పీకర్ నోటీసులకు వివరణ ఇచ్చే అవకాశం
- మున్ముందు ఏం జరుగుతుందోనని పార్టీ వర్గాల్లో చర్చ

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : బీఆర్ఎస్ నుంచి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావ్ (భద్రా చలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), సంజయ్ కుమార్ (జగిత్యాల), కాలే యాదయ్య (చేవెళ్ల), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్) అంశం కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. వారంతా తమ పార్టీలో ఉన్నారని చెప్పలేక, స్పీకర్‌తో వేటు వేయించలేక అధిష్ఠానం మల్లాగుల్లాలు పడుతున్నది. ఆ ఎమ్మెల్యేల విషయాన్ని తేల్చాలని సుప్రీం కోర్టు అక్టోబర్ లోపు తేల్చాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏదో ఒకటి తేల్చాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీఎంతో  ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగతా తొమ్మిది మంది జూబ్లీహిల్స్ సీఎం నివాసానికి వెళ్లి సమావేశమయ్యారు. పార్టీ ఫిరాయంపులకు సంబంధించి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడం.. స్పీక ర్ గడ్డం ప్రసాద్ కుమార్ పార్టీ ఫిరాయిపులకు పాల్పడిన  పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడంతో ఏం చేద్దాం.. ఎలా ముందుకెళ్తామనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించారు. అయితే స్పీకర్ నోటీసులకు కొందరు ఎమ్మె ల్యేలు వివరణ ఇవ్వగా, మిగతా వారు కూడా వివరణ ఇవ్వాలని నిర్ణయం తీసుకు న్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని, తాము కాంగ్రెస్ పార్టీలో చేరలేదని స్పీకర్ కు వివరించాలని నిర్ణయించినట్టు తెలిసింది.

**- దానం విషయంలో సాంకేతిక సమస్యలు..**

పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తరఫున సాంకేతికంగా ఏవైనా ఇబ్బం దులు ఎదురవ్వొచ్చేమో గానీ, మిగతా తొమ్మిది ఎమ్మెల్యేల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవనే అభిప్రాయం వ్యక్తమైంది. అయినప్పటికీ కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ప్రజలకు చెప్పుకునే విధంగా అభివృద్ధి పనులను వేగవంతం చేద్దామనే నిర్ణయించినట్టు తెలిసింది. నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి కావాల్సిన నిధులపై నోటిపై చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అంతకముందు నియోజకవర్గాల్లోని పాత, కొత్త నాయకుల మధ్య నెలకొన్న విభేదాలను ఎమ్మెల్యేలు దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకొచ్చారు. అంతే కాకుండా నియోజక వర్గాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేలు కోరినట్టు సమాచారం. నియోజకవర్గాల్లో నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించే బాధ్యతను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమా ర్ గౌడ్ కు అప్పగిస్తానని సీఎం హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు మెరుగుపడు తుందని, ఆ నియోజకవర్గాన్ని హస్తగతం చేసుకుంటామని సీఎం అభిప్రాయపడినట్టు సమాచారం. అధికారంలో ఉన్నందున ఏ ఎన్నికలొచ్చినా ఎదుర్కొనేందుకు నాయకులు పార్టీ క్యాడర్ ను సిద్ధం ఉంచాలని సూచించినట్టు సమాచారం.

**- బీఆర్ఎస్ అంతర్గత పోరు.. బీజేపీ బలపడలేదు..**

రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పరిస్థితి గందరగోళంగా ఉందనే అంశం చర్చకు వచ్చినట్టు తెలిసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవటం, అధి కారంలో ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి రావ డంతో పాటు కుటుంబ పంచాయితీతో మరింత డీలా పడిందని చర్చ జరిగినట్టు సమాచారం. ఇలాంటి సమయంలో ఇక బీఆర్ఎస్ కోలుకొనే పరిస్థితి లేదని, ఒకవేళ ఇప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ తట్టుకొని నిలబడే స్థితిలో లేదని సీఎం చెప్పుకొచ్చారు. ఇక బీజేపీ తెలంగాణలో బలపడలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓటింగ్ అసెంబ్లీ ఎన్నికల్లో అంతగా ప్రభావం చూపదన్న అంశం చర్చకు వచ్చినట్టు సమాచారం.



# 100 రోజుల్లో మేడారం పనులు పూర్తి చేయాలి

- పనులను నేను స్వయంగా పరిశీలిస్తా
- భక్తుల అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలి
- నిపుణులు, పూజారుల అభిప్రాయాలు తీసుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: సమక్క సారక్క జాతరకు మేడారంలోని ఆలయాన్ని సిద్ధం చేయాలని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు తెలిపారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కమల దళానికి కొత్త సారథులు

- బీజేపీ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించిన అధిష్ఠానం

అక్షరదర్బార్, హైదరాబాద్: బీజేపీ అధిష్ఠానం సోమవారం పార్టీ తెలంగాణ నూతన కమిటీని ప్రకటించింది. ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఎనిమిది మంది రాష్ట్ర ఉపాధ్యక్షులతో కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, తూళ్ల వీరేందర్‌గౌడ్, వేముల అశోక్‌ను నియమించినట్లు బీజేపీ చీఫ్ రామచందర్‌రావు వెల్లడించారు. అలాగే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్యగౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండారి శాంతి కుమార్, కొల్లి మాధవి, జయశ్రీ, బండా కార్తికరెడ్డి, రఘునాథ్ రావు, కల్యాణ్ నాయక్‌లను నియమించినట్లు తెలిపారు. వీరితోపాటు ఏడు మోర్చా విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులను ప్రకటించారు.

# కాటారం పంచాయతీలో పడకేసిన పారిశుధ్యం

- అధికారులు చర్యలు తీసుకోవాలి
- బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్

అక్షర దర్బార్, కాటారం: తాజా వర్షాల ప్రభావంతో కాటారం గ్రామపంచాయతీలో ఎక్కడికక్కడ చెత్త, పిచ్చిమొక్కలు పేరుకుని డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ విమర్శించారు. అపరిశుభ్రత వల్ల ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని, అధికారులు అంతర్గత వాడలను పట్టించుకోకుండా మెయిన్ రోడ్డులకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. కోతుల సమస్యను కూడా అదుపులోకి తేవాలని సూచించారు. సొంత మండలమైన కాటారం పంచాయతీలోనైనా మంత్రి శ్రీధర్ బాబు నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మానెం రాజబాబు పాల్గొన్నారు.



# డ్రైనేజీల్లో మురుగు కంపు

- మురుగు నీటితో తీవ్ర దుర్గంధం
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

అక్షర దర్బార్, నల్లబెల్లి: మండలంలోని పలు గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలలో మురుగు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. సంవత్సరాలుగా కాలువలు పూడికతీయకపోవడంతో చెత్త, దుర్వాసన వ్యాపించి దోమలు, ఈగలు విస్తరించాయి. ప్రజలు రోగాల బారిన పడుతున్నా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల వద్ద నిలిచిన మురికినీటి వాసనతో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇప్పటికైనా పై అధికారులు చర్యలు తీసుకుని కాలువలను శుభ్రపరచాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



# ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి

**ఉపాధ్యాయ సంఘాల నేత కోరం సంతోష్ కుమార్**

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం: మండల విద్యాశాఖ అధికారి ఏకపక్ష నిర్ణయాలతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరం సంతోష్ కుమార్ ఆరోపించారు. డిప్యూటేషన్లు, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక, ఎంఆర్సీ నిధుల దుర్వినియోగంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆయనపై జిల్లా అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- హనుమకొండలో ఘనంగా సురవరం సంస్మరణ సభ




అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, షేక్ బాష్ మియా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నిత్యం ప్రజా జీవితంలో ఉండే కమ్యూనిస్టులకు ఎలాంటి మచ్చ ఉండని నిస్వార్థ పరులని, సురవరం, సీతారాం ఏచూరి, గద్దర్ లాంటి వారు మరణించినప్పుడు ప్రజలు నీరాజనాలు పలికారని అన్నారు. త్యాగాలకు, పోరాటాలకు నిలయం కమ్యూనిస్టు పార్టీ అని, అందుకే వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉందన్నారు. ఎన్నికలు ధన ప్రవాహంగా మారిపోయినా, మతోన్మాద శక్తులు ప్రజలను విభజిస్తున్నా వాటికి ఎదురొడ్డి సీపీఐ నిలబడిందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కమ్యూనిస్టులు బడుగు, బలహీన వర్గాల కోసమే పోరాడుతారని, పేద ప్రజల పట్ల కమ్యూనిస్టులకు ఎంతో అంకితభావం ఉంటుందని అన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు వామపక్షాలతో పాటు ప్రజలకు తీరని లోటు అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కార్పరేట్ వర్గాల కోసమే పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సీనియర్ నాయకులు టి. వెంకట్రాములు, మేకల రవి, సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, టి విశ్వేశ్వర్ రావు, పల్లె నర్సింహా, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీపీఎం నాయకులు ఆరూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల అవస్థలు

అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి మండలంలో యూరియా కొరత తీవ్రరూపం దాల్చింది. ఎరువు కోసం రైతులు సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ముందు తెల్లవారుజామున నుంచే క్యూలలో నిలబడి అవస్థలు పడుతున్నారు. పనులు వదిలిపెట్టి ఒక్క బస్తా దొరకాలన్న ఆశతో ఉదయం 4 గంటలకే లైన్లో నిలబడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. నెలల తరబడి సమస్య కొనసాగుతున్నా పట్టించుకునే వారు లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, చిన్నచూపు చూస్తున్నారని రైతులు వాపోయారు. ఇకనైనా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకుని యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



# యూరియా పంపిణీకి అదనంగా 16 విక్రయ కేంద్రాలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షరదర్బార్, భూపాలపల్లి: రైతులకు ఎరువుల విక్రయాల్లో రద్దీ తగ్గించి సౌకర్యవంతమైన విధంగా పంపిణీ చేయడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఐడిఓసీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ శాఖ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనంగా ఏర్పాటు చేయనున్న 16 ఎరువుల విక్రయ కేంద్రాలకు ఈ-పాస్ యంత్రాలను పంపిణీ చేశారు. రైతులు సమయానికి ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడతాయన్నారు. ఎరువుల సరఫరా సమయానికి జరిగేలా వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి వాల్యానాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వినతులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



అక్షరదర్బార్, వరంగల్: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డీఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఏఓ అనురాధ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, హౌసింగ్ పీడీ గణపతి, డీసీఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఆర్సీవో అపర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ఘనంగా చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల అనంతరం బస్టాండ్ కూడలిలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో బీఆర్ఎస్ ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా, వేడుకలకు మాజీ మహిళా కౌన్సిలర్లు హాజరు కాకపోవడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది.





## పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

అక్షర దర్బార్, పరకాల: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణం విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. పరకాల తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు ₹8158 కోట్లు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. అలాగే పరకాలలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు ఈశ్వర్, అజయ్, సిద్ధు, విష్ణువర్ధన్, అరుణ్ పాల్గొన్నారు.



## మాలలకు న్యాయం చేయాలి

**బండారి గిరి ప్రసాద్**

అక్షర దర్బార్, పరకాల: గ్రూప్3 లో జీవో 99పై ఎమ్మెల్యేలు పునరాలోచన చేసి అసెంబ్లీలో చర్చించి మాలలకు న్యాయం చేకూర్చే విధంగా సోమవారం జాతీయ మాల మహానాడు పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్, పరకాల పట్టణ అధ్యక్షులు బండారి గిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శాంతియుతంగా ముట్టడిలో భాగంగా స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డికి, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహ స్వామి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామాఖ్య దేవిని దర్శించుకున్న చల్లా దంపతులు

అక్షర దర్బార్, పరకాల: మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబసమేతంగా అస్సాం రాష్ట్రం గౌహతిలోని నీలాచల్ పర్వతంపై కొలువైన కామాఖ్య దేవిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తిపీఠాలలో ఒకటైన కామాఖ్య అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించామని తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం

**–భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్: జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం అని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రజల నుండి మొత్తం 15 వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా జిల్లా లోని పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని,ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ వివరించారు.





## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు..

**అధికారుల తీరుపై మండిపడుతున్న అన్నదాతలు**



అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా పరకాల వ్యవసాయ మార్కెట్‌లో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుండి క్యూల్లో నిలబడ్డా టోకెన్ కూడా అందడం లేదని రైతులు మండిపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారులు 10 ఎకరాలు పైగా భూమి కలిగిన పెద్ద రైతులకు ఫోన్ చేసి సమాచారం ఇస్తున్నారని, ఒక ఎకరం భూమి ఉన్న చిన్న రైతులను పూర్తిగా విస్మరిస్తున్నారని వారు ఆరోపించారు.దీంతో ఓపిక నశించిన రైతులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. ఈరోజు టోకెన్ ఇచ్చి రేపు బస్తాలు ఇస్తామనే మాటలు చెబుతున్న అధికారుల తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు."రెండు రోజులు పడిగాపులు కాసి చివరికి రెండు బస్తాలు ఇస్తారా?" అని ప్రశ్నించిన రైతులు 400 యూరియా బస్తాలకు 1000 మందికి పైగా రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇసుక దోపిడీపై ఉన్న ఆసక్తి గిరిజన ప్రాంతాలపై లేదు

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి**

అక్షర దర్బార్, (నాగూరు) వెంకటాపురం: ఇసుక దోపిడిపై ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి, గిరిజన ప్రాంతాల మౌలిక వసతులపై లేదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. యాకన్నగూడెం – వెంకటాపురం రహదారి నిర్మాణానికి 100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం మండల కేంద్రానికి చేరుకుంది. ముగింపు సభలో మాట్లాడిన ఆయన, ఇసుక రవాణా ద్వారా కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా, గిరిజనుల రవాణా సౌకర్యం కోసం రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. భద్రాద్రి, ములుగు జిల్లాల్లో రోడ్ల నిర్మాణం కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజా సమస్యలే ఎర్రజెండా ఎజెండా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి గ్యానం వాసు, ఇతర నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## మరిపెడ సొసైటీని పరిశీలించిన ఎస్పీ

అక్షరదర్బార్, మరిపెడ: మహబూబాబాద్ జిల్లా మరిపెడ పీఏసీఎస్ సొసైటీని సోమవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ సందర్శించారు. యూరియా సరఫరాపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూరియా పంపిణీ సజావుగా నడుస్తుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి కిరణ్, వ్యవసాయ అధికారి వీరా సింగ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్ హెచ్ ఓ బొలగాని సతీష్, తదితర సిబ్బంది ఉన్నారు..



## పరకాల అభివృద్ధి శిల్పి చల్లా..

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి**

అక్షర దర్బార్, పరకాల: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదినం సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను "పరకాల అభివృద్ధి శిల్పి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యువతకు ఆదర్శం"గా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, మచ్చ రవీందర్, సుధాటి వెంకటేశ్వర్ రావు, నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 'జీవో 99తో మాలలకు అన్యాయం'

అక్షరదర్బార్, మరిపెడ: రాష్ట్ర ప్రభుత్వం మాలల పట్ల వివక్ష చూపుతోందని, జీవో 99 మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే జీవోను ఉపసంహరించుకోవాలని, రోస్టర్ పాయింట్లలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి ప్రభాకర్ ఆధ్వర్యంలో ముట్టడించారు. కార్యక్రమంలో బూర్గుల వెంకన్న, తోటపాటి రమేష్, కమాల్ల వసంతరాజు, రవీందర్, తోటపాటి వీరన్న, గుమ్మడి రమేష్, గోరంట్ల వీరన్న, కోటపాటి సందీప్, శేఖర్, బూర్గుల ఉపేందర్, మోహన్ పాల్గొన్నారు.

# కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లో
# కలెక్టర్ పర్యటన



అక్షర దర్బార్, కేసముద్రం: సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపిణీని పరిశీలిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్యూ లైన్‌లలో కలహం నివారించేందుకు పోలీసు సిబ్బందిని గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. అంతేకాక, కలెక్టర్ కె.జి.బి.వి స్టోర్ గది, విద్యార్థుల వంటకాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడీ కేంద్రాలు పరిశీలించి నాణ్యమైన వంట పదార్థాలు, సరిపడా మందులు, పిల్లల పోషకాహారం అందించడం, ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గుర్తుచేశారు.

# లైంగిక వేధింపులకు భయపడొద్దు


## : అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: లైంగిక వేధింపులకు గురైనప్పుడూ మౌనం వహించాల్సిన అవసరం లేదని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల సోమవారం గుర్తుచేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, లైంగిక వేధింపుల నివారణ చట్టాలపై నిర్వహించిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ, మహిళలకు పురుషులతో సమానంగా చట్టాలు ఉన్నాయని, ఏమైనా సమస్య ఎదురైనా జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి మల్లీశ్వరి, మహిళా సాధికారత కోఆర్డినేటర్ బి. అనూష, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, సఖి అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, మమతా, సురేష్, కృష్ణ  పాల్గొన్నారు.









# పరకాల పట్టణంలో
# తాయత్తు మహిమ



- నమ్మి మోసపోతున్న అమాయక ప్రజలు
- రూ.300కు 36 రోగాలు మాయం అంటూ బురిడీ
- ప్రజల బలహీనతే వారికి ఆదాయం
- నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యాపారం
- ప్రశ్నించే వారు లేక ఇష్టారాజ్యంగా వసూళ్లు
- తతంగం తెలిసినా పట్టించుకోని అధికార యంత్రాంగం

అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలో తాయత్తు మహిమ పేరుతో అమాయక ప్రజలను మోసం చేసే వ్యవహారం సంచలనం రేపుతోంది. రూ.300కు 36 రకాల రోగాలు మాయం అవుతాయన్న మోసపూరిత ప్రచారాన్ని నమ్మిన అమాయక ప్రజలు ప్రతీ బుధ, ఆదివారాల్లో వందలాదిగా క్యూ లైన్లలో నిలబడి మరీ తాయత్తు కట్టించుకుంటున్నారు. వారానికి దాదాపు రూ.40 వేల టర్నోవర్ అంటే నెలకు రూ.2 లక్షల వరకూ వ్యాపారం జరుగుతున్నా అధికారులు మాత్రం కనీసం పట్టించుకోవడం లేదు.

## ప్రజల బలహీనతలే వ్యాపారం..

పిల్లలు పుట్టకపోవడం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి కారణాలతో ఒక్కో వ్యక్తి నుంచి రూ.300–రూ.400 వసూలు చేస్తున్నారు. ప్రతి వారం రావాలని ఒత్తిడి చేసి నెలకు ఒక్కో కుటుంబం నుంచి రూ.2000 వరకు దండుకుంటున్నారు. తగ్గకపోతే పూజించిన నిమ్మకాయలు, సెంట్లు ఇచ్చి రెట్టింపు డబ్బులు వసూలు చేస్తున్నారు.

## 40–50 ఏళ్లుగా కొనసాగుతున్న మోసం..?

హనుమకొండ నుంచి వచ్చి ఈ వ్యాపారాన్ని నాలుగు దశాబ్దాలుగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. "నన్ను ఎవరూ ఏం చేయలేరు" అని బహిరంగంగానే చెప్పడమే కాక స్థానిక నాయకులు, పోలీసులు కూడా మౌనం వహించడం ప్రజల్లో ప్రశ్నలు రేపుతోంది.

## మూఢనమ్మకాలపై చర్యలు అవసరం

వైద్య శాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా ప్రజలు ఇలాంటి తాయత్తులపై నమ్మకం ఉంచడం ఆందోళన కలిగిస్తోంది. మూఢనమ్మకాల చట్టం ప్రకారం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ఇంకా వందలాది కుటుంబాలు మోసపోవకముందే అధికారులు జోక్యం చేసుకోవాలి" అని వారు హెచ్చరిస్తున్నారు.

# సీతారామపురం గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు



అక్షరదర్బార్, (నూగూరు) వెంకటాపురం: సీతారామపురం గ్రామం లో తాగునీరు లేక ప్రజలు కలుషిత నీళ్లు తాగి విష జ్వరాలు, మ లేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించిన ఆయన, ప్రభుత్వం తక్షణమే త్రాగునీటి సౌకర్యం కల్పించి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమస్యలను పరిష్కరించకుంటే ప్రజలను సమీకరించి పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుమ్మరి శ్రీను, ఇరప శ్రీను, కృష్ణ, రంగయ్య, మల్లయ్య, నాగేష్, శంకర్ పాల్గొన్నారు.



# చిట్యాలలో 'ఉత్తమ' అవార్డు వేడుకలు

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా స్థానిక తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపిడివో జయశ్రీ హాజరై ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.ముందుగా జ్యోతి ప్రాజ్వలన చేసి, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులే, వారిచే సమాజంలో ఉన్నత విలువలు రూపుదిద్దుకుంటాయని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన 15 ఉత్తమ ఉపాధ్యాయులు శాలువాలు, మెమెంటోలు అందుకుని ఘనంగా సత్కరించబడ్డారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోల్కొండ భిక్షపతి, ఝాన్సీ రాణి, గిరగాని కృష్ణ, వాసంతి, రాష్ట్ర అవార్డు గ్రహీత లింగయ్య, జిల్లా అవార్డు గ్రహీత సుధాకర్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భిక్షపతి గౌడ్



అక్షర దర్బార్, టేకుమట్ల: సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన పొన్నం భిక్షపతి గౌడ్ ని నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్క వీరస్వామి గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో తన సేవలను గుర్తించి రెండవ సారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం నాయకులకు భిక్షపతి గౌడ్  కృతజ్ఞతలు తెలిపారు.

# 13న జాతీయ మెగా లోక్ అదాలత్





అక్షరదర్బార్, హనుమకొండ: ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ జరగనుందని, కక్షిదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. క్రమంలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా, ఆస్తి విభజన, కుటుంబపరమైన, వైవాహిక, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో రాజీ పడే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. చిన్న చిన్న కేసులు కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయకూడదు, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సీపీ చెప్పారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు కౌన్సిలింగ్ నిర్వహించి, రాజీ పడగలిగే కేసుల్లో బాధితులను సంప్రదిస్తారని, లోక్ అదాలత్ ద్వారా సత్వరమే న్యాయం జరిగే అవకాశం ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్
విప్లవంలో
భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం
QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా
వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915